# ఎన్నో చేస్తాను!

వీధిఅరుగుమీద కూచోబెట్టి పలకా వలక పుల్లా చేతికిచ్చి ఓనమాలు దిద్దుకుంటూ వుండమన్నాడు నాన్న. "వీధులంపట తిరుగుతూ అల్లరి చేస్తే తంతాను. నేను చూస్తూనే వుంటాను సుమా" అన్నాడు.

నాన్న చూడకుండా వుంటేనా!

గడ్డి మేస్తూవున్న ఆమేకపిల్లను నిమ్మళంగా వెనకాలే వెళ్ళి పట్టుకుంటాను. చెవులు పట్టుకుని యింటికి లాక్కువస్తాను. తాడు దానిమెడకు కట్టి ఆ తాడు గుమ్మానికి కడతాను. అమ్మ చూడకుండా బెల్లంముక్కా చేగోణీలూ తీసుకువచ్చి దానికి పెడతాను. తరవాత చిన్నకోరడా ఒకటి కట్టి ఆకోరడాతో దాన్ని చెల్ చెల్ అని తోలుతాను. ఆతరవాత దాన్ని పడుకోబెట్టి పక్కను కూచుని దువ్వుతాను. దువ్విదువ్వి దానిమెడ మీద నేను నిద్దరోతాను. ఎంచక్కా!

నాన్న చూడకుండా వుంటేనా!

సన్నసన్నంగా నాన్నగదిలోకి వెడతాను. నాన్న నన్నెప్పుడూ ఒక్కవుత్తరమైనా రాయనిచ్చేవాడే కాడు. నాన్న రెండుకలాలూ రెండుచేతులతో పుచ్చుకుంటాను. రెండుకవర్లు ముందుపెట్టుకుని ఆ రెండుకవర్ల

మీాదా ఉత్తరం రాస్తాను. నాన్నకోవుత్తరమూా, అమ్మకోవుత్తరమూా. కుక్కపిల్లకీ, మేకపిల్లకీ యింకో రెండుత్తరాలు రాస్తాను. ఈవుత్తరాలు కుక్కపిల్లకీ మేకపిల్లకీ నేనే తీసుకువెళ్ళి యిస్తాను. నాన్నవుత్తరమూా అమ్మవుత్తరమూా పోష్టులో పడవేస్తాను.

మధ్యాహ్నము పోష్టుజవాను అమ్మకీ నాన్నకీ వుత్తరాలు యిస్తాడు.

"ఈఉత్తరాలు ఎవరు రాశారు చెప్మా" అంటారు నాన్నా అమ్మాను. నేను ఉలక్కుండా పలక్కుండా ఊరుకుంటాను.

నాన్నే చూాడకుండా వుంటేనా?

ఒకగావంచా కట్టుకొని యింకోగావంచా బుజం మీాద వేసుకుని కాలవకు వెడతాను. వెళ్ళి ఎవరూా చూాడకుండా నీళ్లల్లోపడి నీళ్ళమీాద తేలుతాను. మునుగుతూా తేలుతూా ఎంతోసేపు ఆడుకుంటాను. నీళ్ళల్లో మునిగి అడుగున ఏముందో చూాస్తాను. ఆలిచిప్పలూా బొమ్మరాళ్ళూా గావంచాలో మూాట కట్టుకుంటాను. ఆపాళంగా ఒడ్డుకు వచ్చి ఒళ్ళు తుడుచుకుని యింటికి వస్తాను. అప్పుడు అమ్మ అంటుందిగదా, "నాన్నా, యింతసేపూా ఎక్కడకు వెళ్ళి ఏంచేస్తూ న్నావు!"

అప్పుడు నే నంటాను గదా, "అమ్మా, అమ్మా, వాళ్ళబ్బాయి రబ్బరుబొమ్మ కొనుక్కున్నాడు. నాక్కూడా కొనిపెట్ట మనవుటే నాన్నని!"

నాన్నే చూడకుండా వుంటేనా!

నాన్న గదిలోకి పిల్లిపిల్లలాగ చప్పుడు చెయ్యకుండా వెడతాను. ఆపళంగా లోపలతలుపు గడియవేస్తాను. నాన్నపంచ కట్టుకుంటాను. నాన్నపెద్దకోటు వేసుకుంటాను. నాన్న పెట్టుకునేజరీతలపాగా పెట్టుకుంటాను. పెద్దబూట్సుజోడూ సులోచనాలూ పెట్టుకుంటాను. చేత్తో కర్ర పుచ్చుకుంటాను. నాన్న వాచీ తీసి చెవి దగ్గిర పెట్టుకుని చూసి దాన్ని ఒక్కమారు గర్రున తిప్పేస్తాను. అప్పుడు కోటుజేబులో పెట్టుకుంటాను. పెట్టుకుని గదితలుపు తీసి వీధిలోకి షికారు వెడతాను. తిన్నగా బొమ్మలదుకాణం దగ్గిరకు వెళ్ళి ఆబొమ్మలన్నీ కొనేస్తాను. బ్రాహ్మణ దుకాణంమీదకు వెళ్ళి అక్కడ కారప్పూస అంతా కొనేస్తాను. ఆపళంగా ఇంటికి వస్తాను. అప్పుడు, ఈ బొమ్మలూ కారప్పూసా ఎక్కడివిరా? అంటుంది అమ్మ. "నే బజారుకు వెళ్ళి కొన్నాను!" అంటాను.

నాన్నే చూడకుండా వుంటేనా!

నాన్న నడవలో పెట్టినబైసికిలు వీధిలోకి తీసుకు

వచ్చి ఎవరూ చూడకుండా ఎక్కుతాను. ఎక్కి రం యిమని రోడ్డుమీద సవారిచేస్తాను. తిన్నగా వెళ్లివెళ్ళి ఎదురుగుండా వున్నఆకాశాన్ని ముట్టుకుంటాను. ఆకాశానికి బైసికిలు జేర్లాబెట్టి అక్కడ పువ్వులూ పళ్ళూ జేబునిండా వేసుకుంటాను. కొంతసేపు నిద్దరోయి మళ్ళీ బైసికిలు ఎక్కి యింటికి వచ్చేస్తాను. వచ్చి అమ్మకు పువ్వులూ నాన్నకు పళ్ళూ యిస్తాను. అమ్మ ముద్దెట్టుకుంటుంది, గాని నాన్న తంతాడేమో !

నాన్నే చూడకుండా వుంటేనా!

పెరట్లో నూతిదగ్గిర జామిచెట్టు ఎక్కుతాను. ఎక్కి కొమ్మమీదినుంచి నూతులో ఏముందో చూస్తాను. జామికాయలు తుంపి నూతిలోకి విసురుతాను. బుడుంగు బుడుంగుమని దాంట్లో పడుతూంటే చూస్తాను. ఆతరవాత జామికాయలు జేబునిండా వేసుకొని దిగి వచ్చి పశువులశాలలోకి వెళ్ళి అన్నీ తినేస్తాను. అమ్మకీ నాన్నకీ ఒక్కకాయైనా పెట్టను.

నాన్నే చూడకుండా వుంటేనా !

నాన్నగదిలో బొమ్మలపుస్తకాలన్నీ తీస్తాను. అందులో బొమ్మలన్నీ చింపుతాను. చింపి దారంతో వాటినన్నింటినీ దండలాగ గుచ్చుతాను. గుచ్చి ఆదండ తువ్వాయిమెడలో వేస్తాను. వేసి ఆతువ్వాయిని కొర

డా పుచ్చుకొని వీధులంపట పరుగెత్తిస్తాను. లేకపోతే ఆకాగితాలన్నీ పడవలు కట్టి తూము కాలవలో వేస్తాను. పడవల్లో చీమలని ఎక్కించి వదుల్తాను. అవి గంయిన పడవల్లో వెళ్లిపోతాయి. ఎంచక్కా!

నాన్న చూడకుండా వుంటేనా!

పెరట్లో గోడపక్కని నీళ్లుపోసి మన్నంతా తవ్వుతాను. తవ్వి ఆమన్నుతో పిచ్చికగూళ్ళు కడతాను. కట్టి ఆగూళ్ళల్లో బెల్లంముక్క పెట్టి చక్కావస్తాను. పొద్దున్నే లేచివెళ్ళి ఆగూళ్ళల్లోకి పిచ్చికలు వచ్చేయేమో చూస్తాను.

నాన్న చూడకుండా వుంటేనా! పలకా పలకపుల్లా అవతల పారేసి ఇంకా ఎన్నో చేస్తాను!

౧౯౫౧